

ఓట్ల లెక్కింపుపై కేంద్ర ఎన్నికల సంఘం సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల కౌంటింగ్ నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమ వారం రాష్ట్రంలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడానికి తీసుకోవాల్సిన చర్యల పై కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసు కోవాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ తో పాటు ఎన్నికల కమిషనర్లు గ్యానేష్ కుమార్, సుఖబీర్ సింగ్ పాల్గొన్నారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం.హరి నారాయన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.లవన్న, స్పెషల్ డెప్యూటీవ్ కలెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

2024 సార్వత్రిక ఎన్నికల్లో పలితాలు నరాలు తెగే ఉత్కంఠ రేపుతోంది. ఈనెల 13న జరిగిన పోలింగ్‌లో వైసిపి, టిడిపి నువ్వా నేనా అన్నట్లు జరిగింది. గెలుపుపై ఎవరిధీమా వారిదిగా ఉంది. తొలుత ఎన్‌డిఎ కూటమి గెలుస్తుందనే ప్రచారం సాగింది. టిడిపి నేతల్లో కొంత ఉత్సాహం కనిపించింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లండన్ వెళ్లే ముందు 151 మించి గెలుస్తామని చెప్పి వెళ్లిపోయిన విషయం తెలిసిందే. వైసిపి నేతలు కొందరు మరింత ముందుకేసి జూన్ 9న ఉదయం 9.45 నిమిషాలకు విశాఖపట్నంలోని బీచ్‌లో జగన్ ప్రమాణ స్వీకారమని ప్రకటించారు. ఆ రోజు నుంచి వైసిపి నేతల స్పీడ్ పెంచారు. టిడిపినేతలు తామే గెలుస్తామని ధీమాగా ఉన్నారు. గెలుపుపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. జిల్లా ప్రజల్లో గెలుపుపై ఎవరి వాదన వారు వినిపిస్తున్నారు. పోలింగ్ శాతం, జరిగిన తీరుపై చర్చోప చర్చలు సాగుతున్నాయి. మరో వారం రోజులు ఇదే పరిస్థితి కొనసాగనుంది..

క్షణ క్షణం.. కౌంటింగ్ ఉత్కంఠ..!

- ◆వైసిపి నేతల హడావుడి
- ◆9న విశాఖపట్నం వెళ్లేందుకు ఏర్పాట్లు
- ◆గెలుస్తామని టిడిపి ధీమా
- ◆ప్రజల్లో వారం రోజులు ఇదే పరిస్థితి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో ఫలితాలు గతంలో ఎన్నడూ లేని విధంగా ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. అధికార వైసిపి ప్రతిపక్ష టిడిపి అభ్యర్థులు విజయం పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. భారీగా డబ్బు ఖర్చుచేసిన అభ్యర్థులు తమకు ఓట్లుగా పడ్డాయని భావిస్తున్నారు. నెల్లూరు జిల్లా చరిత్రలో ఇంత పెద్ద స్థాయి పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లోనే. ఇందుకు ఇరుపార్టీల నేతల వద్ద ఎవరి లెక్కలు వారు చెబుతున్నారు. మహిళలు, యువత, వృద్ధులు వ్యాపారులు, మధ్య తరగతి జనం ఎండను సైతం లెక్కచేయకుండా, రాత్రి 12 గంటల వరకు పోలింగ్‌లో పాల్గొన్నారు ఇతర ప్రాంతాల నుంచి భారీగా సుమారు 2 లక్షల మంది ఓటర్లు బెంగళూరు, చెన్నయ్, హైదరాబాద్, విదేశాల నుంచి వచ్చారు. వీరిలో ఎక్కువ మంది తమవారంటే తమవారంటూ చెబుతున్నారు. నెల్లూరు నగరంలో గతంలో సగం మంది కూడా ఓట్లకు రాని వారు ఈ ధపా 70 నుంచి 71 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నగరంతోపాటు, ఇతర నియోజకవర్గాల్లో రాత్రి పొద్దుపోయిన వరకు ఓట్లు వేశారు. గ్రామీణ ప్రాంతాల్లో భారీగా ఓట్లు వేశారు. కావలి నియోజ కవర్గంలో కొన్ని బూత్‌లో 95 నుంచి 98 శాతం వరకు ఓట్లు వేశారు. కందుకూరులో అత్య ధికంగా పోలింగ్ జరిగింది. మొత్తం 2,28,913 ఓట్లల్లో 2,03,637 ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుషులు 1,01,233, స్త్రీలు 1,02,394 మంది ఉన్నారు. భారీగా 88.96 శాతం పోలింగ్ జరిగింది. జిల్లాలో ఇదే అత్యధిక ఓట్లు శాతం, నెల్లూరు నగరంలో భిన్నమైన పరిస్థితులు కనిపించాయి. మొత్తం 2,39,544 ఓట్లు ఉన్నాయి. అందులో 1,71,763 ఓట్లు పోల య్యాయి. ఇందులో పురుషులు 84,423, స్త్రీలు 87,314 శాతం నమోదయ్యింది. మొత్తం 71.72 శాతం నగర ఓటర్లు చైతన్యంతో ఓట్లు వేసినట్లు కనిపించింది. ఆత్మకూరు నియోజ కవర్గంలో మొత్తం 2,15,401 ఓట్లు ఉండగా, అందులో 1,79,829 ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుషులు 88,854. స్త్రీ 90,974 మంది ఉన్నారు. 83.49 శాతం నమోద య్యింది. కావలి నియోజ కవర్గంలో మొత్తం 2,38, 553 ఓట్లు ఉండగా, అందులో 1,98,066 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 97,916 మంది, స్త్రీలు 1,00,140 మంది ఉన్నారు. 83.03 శాతం నమోదైంది. కోవూరు నియోజ కవర్గంలో మొత్తం ఓట్లు2,67,403 ఓట్లు ఉండగా, అందులో 2,11,979 ఓట్లు పోలయ్యాయి. 79.29 శాతం నమోదైంది. నెల్లూరు రూరల్ నియోజ కవర్గంలో మొత్తం 2,80,948 ఓట్లు ఉండగా అందులో 1,92,000 పోలయ్యాయి. 69.39 శాతం నమోదయ్యింది. సర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,22,011 ఓట్లు ఉండగా, అందులో 1,94,610 పోలయ్యాయి. ఇందులో పురుషులు 95,792, స్త్రీలు 98,810 మంది, మొత్తం 83.88 శాతం నమోదయ్యింది.

ప్రతిరోజూ కౌంటింగ్ సెంటర్ పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

క్షణ, క్షణం ఉత్కంఠే..!

జూన్ 4న తేదీ కోసం వైసిపి, టిడిపి నేతలు, కార్యకర్తలు, అభ్యర్థులు, ప్రజలు ఉత్కంఠ రేపుతోంది. గెలుపు గోల ఎవరిది వారిదే. తొలి రోజుల్లో కూటమి గెలుస్తుందని ప్రచారం చేశారు. కొద్ది రోజులు మౌనంగా ఉన్న వైసిపి నేతలు ఇప్పుడు స్పీడ్ అయ్యారు. వచ్చే నెల 9వ తేదీ సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకార ఏర్పాట్లు వరకు వెళ్లారు. సిఎం లండన్ వెళు తూ నేతలకు ఏం చెప్పారో తెలీదు కాని, అప్పటి నుంచి వైసిపి నేతలు చేస్తున్న హడావుడి అంతా ఇంతా కాదు. విశాఖపట్నంలో జిల్లాకు చెందిన ఎంఎల్‌ఎ అభ్యర్థులు, వారి అనుచరులు గెస్ట్ హౌస్‌లు, హోటళ్లు బుక్ చేసుకుంటున్నారు. కొందరు బంధువులకు చెబుతున్నారు. ఈ హడావుడి చూసిన కూటమి నేతలు మౌనంగా కనిపిస్తు న్నారు. 4వతేదీ ఎవరు గెలిస్తే అప్పుడు ఏర్పాట్లు చేసుకోవచ్చునని, ఇప్పుడు నుంచే ఎందుకు ఇలా చేస్తున్నారంటూ చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో కౌంటింగ్‌కు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరు గెలిచినా తక్కువ మెజార్టీ ఉం టుంది. కౌంటింగ్ ఏజెంట్లను బలమైన వ్యక్తులను పెట్టుకోడానికి ఇరుపార్టీలు ఎంపిక చేశారు. ఇదే సమయంలో ఎక్కడైనా గొడవల జరుగుతాయోననే భయంతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

చంద్రగిరి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

నలుగురు జిల్లా వాసులు దుర్మరణం- ఇద్దరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి- ఇందుకూరుపేట

నాయుడుపేట- పూతలపట్టు జాతీయ రహదారిలోని తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఎం.కొంగరవారిపల్లి వద్ద సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనలో నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం నరసారావుపురం గ్రామానికి చెందిన అడిగోపుల నీరజకు ఆరోగ్యం బాగోలేకపోతే చెన్నయ్‌లోని రాయవేలూరు సిఎంసి వైద్యశాలకు కారులో వెళ్తున్నారు. మార్గమధ్యలో ఎం .కొంగరవారిపల్లి వద్ద కారు డ్రైవర్ నిద్రమత్తులో డివైడర్ మధ్యలోని కల్వర్టును ఢీకొట్టాడు. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఈప్రమాదంలో డ్రైవర్ షమీర్ బాషా (30), కారులో ప్రయాణిస్తున్న నీరజ తల్లి పద్మమ్మ (50), అడిగోపుల జయంతి (45), అడిగోపుల శేషయ్య (47) తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. అడిగోపాల శ్రీనివాసులు, అడిగోపుల నీరజలకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో అక్కడి చేరుకున్న పోలీసులు కారులోంచి ప్రాణాపాయ స్థితిలో ఉన్న శ్రీనివాసులు, నీరజలను హుటాహుటిన తిరుపతి రుయాసుపత్రికి తరలించారు. కారులో చిక్కుకొని ఉన్న నలుగురి మృతదేహాలను పోలీసులు అతికష్టంపై వెలికితీశారు. మృతుల వివరాలు ఇందుకూరుపేట మండలం, నరసాపురం గ్రామానికి చెందిన అడిగోపుల ఆదిశేషయ్య, అడిగోపుల జయంతి, మనుబోలు మండలానికి చెందిన పద్మావతమ్మ, గంగపట్నం గ్రామానికి చెందిన కారు డ్రైవర్ సమీర్‌బాషాలు. తీవ్ర గాయాలైన నరసాపురం గ్రామానికి చెందిన అడిగోపుల శ్రీనివాసులు, అడిగోపుల నీరజలు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలు

అడిగోపుల ఆదిశేషయ్య(ఫైల్)

అడిగోపుల జయంతి(ఫైల్)

పద్మావతమ్మ(ఫైల్)

సమీర్, డ్రైవర్, (ఫైల్)

పరీక్ష కేంద్రంలో తనిఖీ చేస్తున్న ఆర్ఐఒ

పరీక్ష కేంద్రాల్లో ఆర్ఐఒ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : పరీక్ష సమయంలో విద్యార్థులు సమయపాలన పాటించాలని.. ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆర్ఐఒ ఏ. శ్రీనివాసులు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ మొదటి సంవత్సరం మ్యాథ్స్- బొటనీ- సివిక్స్-1 పరీక్షలు ఉదయం జరిగాయని, జనరల్ విద్యార్థులు 11940 మందికి గాను 11405 మంది హాజరయ్యారు. 535 మంది విద్యార్థులు హాజరు కాలేదన్నారు. ఒకేషనల్ విద్యార్థులు 254 మందికి గాను 216 మంది హాజరయ్యారు. 38 మంది విద్యార్థులు హాజరు కాలేదన్నారు.మధ్యాహ్నం రెండవ సంవత్సరం మ్యాథ్స్ బొటనీ-, సివిక్స్-, పరీక్షలు జరిగాయనీ తెలిపారు.జనరల్ విద్యార్థులు 2,379 మందికి గాను 2259 మంది హాజరయ్యారు.120 మంది హాజరు కాలేదన్నారు. ఒకేషనల్ విద్యార్థులు 173 మందికి గాను 153 మంది హాజరయ్యారన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

పచ్చిరొట్ట ఎరువులతో భూసారం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పచ్చిరొట్ట ఎరువులను ఉయోగిస్తే భూసారం పెరుగుతుందని వ్యవసా య శాఖ అధికారి వి.వి. శిరీష రాణి తెలిపారు. సోమవారం మండలంలోని పొట్లపూడి, వెంకన్నపాలెం రైతు భరోసా కేంద్రాల పరి ధిలోని గ్రామాల్లో సమగ్ర పోషక యాజమాన్యం పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా ఎంఏఓ మాట్లాడుతూ వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు వరిలో దిగుబడులపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పి. అనూష, ఎస్.ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మనుబోలు : ఏ ఆధారమూ లేని అభాగ్యులకు శ్రీ సేవానాదమ్ ట్రస్ట్ ఫౌండర్ మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఆపన్న హస్తాన్ని అందజేశారు. సోమవారం లక్ష 20 వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. గిరిజన కాలనీకి చెందిన పాముల శ్రావణి తన భర్త ప్రసాద్ అనారోగ్యంతో చనిపోయాడు. కుటుంబం గడపడం కష్టంగా ఉండడంతో విషయం తెలుసుకున్న శ్రీనాథ్ రెడ్డి రూ. 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదే కాలనీకి చెందిన గునపాటి ఏడుకొండలు రోడ్డు ప్రమాదంలో గాయపడి కన్ను కనిపించక అవస్థలు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న శ్రీనాథ్ రెడ్డి రూ.10 వేలు అందజేశారు. బేల్దారి పనులు చేస్తూ జారిపడి మెడ విరిగిపోయిన సురేంద్రకు మరో 10 వేలు అందజేశారు. అంబేద్కర్ నగర్ కు చెందిన గుర్రం పోలమ్మ భర్త పెంచలయ్య చనిపోయాడు ఇద్దరు కూతుళ్లకు భర్తలు లేరు. కూతుర్ల బిడ్డల చదువుల కోసం కుటుంబ పోషణ నిమిత్తం వారికి మరో రూ. 50 వేలు అందజేశారు. ఆయన చేసిన సహాయానికి వారంతా ధన్యవాదాలు తెలిపారు. ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.

సాయం అందజేస్తున్న దృశ్యం

ఏటిఎంలో నగదు చోరీ

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గ పరిధిలోని పడారుపల్లి ప్రాంతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విభాగానికి చెందిన ఏటిఎం ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు బ్యాంకు అధికారులు ఐదవ నగర పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత (తెల్లవారితే సోమవారం)ఏటిఎం కౌంటర్‌లోకి ప్రవేశించి తాళాలను పగుల గొట్టి నగదును తీసుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న ఐదవ నగర పోలీసు స్టేషన్ అధికారి వెంకటనారాయణ, క్లూస్ టీం సభ్యులు ఏటిఎం కౌంటర్ వద్దకు చేరుకొని విచారణ చేపట్టారు. ఈ ఏటిఎంలో ఉన్న రూ.3 లక్షల మేరకు నగదు ఉందని, గుర్తు తెలియని వ్యక్తులు ఆ నగదు తీసుకెళ్ళినట్లు బ్యాంకు అధికారులు ఫిర్యాదులో పేర్కొనట్లు పోలీసులు పేర్కొంటున్నారు. బ్యాంకు అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు

పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఎం. హరినారాయణన్ కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పై కౌంటింగ్ అధికారులకు, సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడు తూ జూన్ 4న పోస్టల్ బ్యాలెట్ ల ఓట్ల లెక్కింపు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుం దన్నారు. నెల్లూరు పార్లమెంటు నియోజ కవర్గ పరిధిలో సుమారు 24 వేల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయన్నారు. ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీలో ఒక పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్ల కౌంటింగ్ ను నిర్వహించడానికి 14 టేబుల్స్‌ను సిద్ధం చేశామన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనేందుకు16మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమిం చామన్నారు. ప్రతి టేబుల్‌కు ఇద్దరు కౌంటింగ్ సూపజర్‌వైజర్లను, ఒక అసిస్టెంట్ ను ఒక మైక్రో పరిశీలికలను నియమించామన్నారు. ఎన్నికలసంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ల కౌంటింగ్ ను నిర్వహించాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, నోడల్ ఆఫీసర్లు శ్రీనివాస్, టీ. బాపిరెడ్డి, షాలోమ్ రాజు, రామారావు కన్నమనాయుడు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో శిక్షణ

కార్యకర్తల సంక్షేమ నిధికి రూ.10 కోట్లు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : టిడిపి అధికారంలోకి రాగానే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఏర్పాటు చేసి ఉద్యోగావకాశాల కోసం వివిధ రంగాలలో పనిచేసేందుకు శిక్షణ ఉపయోగపడుతుందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరులోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజీలో... ఆ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్, డిపార్ట్ మెంట్ వారి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు.ా ఆయన మాట్లాడుతూ సుమారు ఆరు వందల మందితో ఎలక్షన్‌కి ముందు మహిళా వింగ్‌ను ఏర్పాటు చేశారు. వీరంతా ఎన్నికల్లో చాలా కష్టపడి పని చేశారన్నారు.మహిళా శక్తి టిఎం సభ్యులకి ఏ రంగంలో ఆసక్తి ఉందో... దాంట్లో వారికి స్కిల్ డెవలప్ మెంట్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలా వారికి ఐటీ ఉద్యోగాలు కానీ...హాస్పిటల్‌లో కానీ...బిజినెస్‌లలో కానీ.. పలు కంపెనీల్లో వారికి ఉద్యోగాలు వచ్చే విధంగా చేస్తానని...ఎన్నికలకు ముందే చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. ఈ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌ని ఎన్నికల్లో ప్రారంభించాలని అనుకున్నానని...కానీ ఎలక్షన్ లో అందరూ బిజీగా ఉంటారన్న ఉద్దేశంతో ఎలక్షన్ అయిన తరువాత ప్రారంభిస్తామన్నారు. 30 మందితో... ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఒక బ్యాచ్, అదే విధంగా సాయత్రం 3 గంటల నుంచి 7 గంటల వరకు ఇంకో బ్యాచ్‌కి బేసిక్స్ చెప్పే విధంగా... ఇంజినీరింగ్ కాలేజీ డైరెక్టర్, ప్రిన్సిపల్, డిపార్ట్ మెంట్ వారు దీనిని డిజైన్ చేశారని వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. గతంలో తన దగ్గర ఆఫీస్ బాయ్‌లుగా పని చేసిన వారెందరో అమెరికాలో ఉన్నారని గుర్తు చేశారు. మహిళలందరూ స్కిల్ డెవలప్‌మెంట్‌ని బాగా అవగాహన చేసుకోవాలని కోరారు. ఈ ప్రోగ్రామ్‌ని నారాయణ ఇంజినీరింగ్ కాలేజీ డైరెక్టర్, ప్రిన్సిపల్, డిపార్ట్ మెంట్ విజయవంతంగా నిర్వహించాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, నారాయణ విద్యా సంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నారాయణ

'సోమిరెడ్డి'కి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-మనుబోలు

మాజీ మంత్రి సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని సాధిస్తారని టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెల్లగిరి చిట్టిబాబు అన్నారు. సోమవారం నెల్లూరులో సోమిరెడ్డి నివాసంలో కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనపై ప్రజలు విరక్తి చెందారన్నారు. స్వచ్ఛందంగానే వైసీపీ పాలనకు చరమ గీతం పాడాలని నిర్ణయించుకొని సైకిల్ గుర్తుకే ఓటు వేశారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో సోమిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపు సాధిస్తారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజారంజకంగా పాలన సాగిస్తారన్నారు. ఎన్నికల తమ పార్టీకి ఓట్లు వేసిన ఓటర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి-మనుబోలు

బైకును లారీ ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన మనుబోలు మండలం, జాతీయ రహదారి వీరంపల్లి క్రాస్ రోడ్ వద్ద సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. బైకులో కుప్పం మండలంలోని నాయనూరు గ్రామానికి చెందిన వి.కార్తిక్(23), తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరికి చెందిన జె.అరవింద్ అనే యువకులు వేసవి సెలవులు కావడంతో గూడూరులో తన బంధువులు ఇంటికి వచ్చారు. సోమవారం వీరు బైక్ పై నెల్లూరు వెళ్లి తిరిగి గూడూరు వస్తుండగా అదే సమయానికి వీరంపల్లి వైపు నుంచి కాటా కు వెళుతున్న కర్రలలోడుతో వస్తున్న లారీ ఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరు యువకులను చికిత్స నిమిత్తం గూడూరుకు 108 అంబులెన్స్ లో తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కార్తిక్ మతి చెందాడు. మరొకరు అరవింద్ పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శృతిమించుతున్న విమర్శలు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

గతంలో రాజకీయవైరం ఏస్థాయిలో ఉన్నప్పటికీ విమర్శలు హుందాగా ఉండేవి. వ్యక్తిగతంగా దూషణలు చేసుకున్న ఘటనలు జరగలేదు. ప్రస్తుతం రాజకీయాలలో సీన్ రివర్స్ అవుతోంది. విమర్శలు శృతిమించి వ్యక్తి గత దూషణల వరకూ వెళ్తున్నాయి. సర్వేపల్లి నియోజకవర్గ రాజకీయాలు వ్యక్తిగత విమర్శలకు, దూషణలకు తీసి పోవడం లేదు. గత ఐదేళ్లగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డిల మధ్య విమర్శలు హాట్ టాపిక్‌గా మారాయి. కోవూరు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిపై ఒక మహిళ అని కూడా చూడకుండా వైసీపీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అసభ్యకర విమర్శలు జిల్లా వ్యాప్తంగా కలకలం సృష్టించాయి. రాజకీయ ప్రత్యర్థులు కాకాణి, సోమిరెడ్డిలు పరస్పరం వ్యక్తిగత దూషణలకు దిగుతుండడమే కాకుండా తమ అనుచరులతో కూడా అసభ్యపదజాలంతో తిట్టిస్తుండడం రాజకీయాలు ఏ స్థాయికి దిగజారిపోతున్నాయో అర్థం అవుతోంది. ఏదేమైనా తాజాగా మంత్రి గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి చంద్రమో హన్ రెడ్డిల మధ్య బెంగళూరు రేవ్ పార్టీ రగడ వ్యక్తిగత దూషణలకు మళ్లడంపై సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు, ముఖ్యంగా అభిమానులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకు తావివ్వకుండా, పొలిటికల్ విమర్శలు హుందాగా, పొలిటికల్‌గా ఉండాలి తప్ప వ్యక్తిగత దూషణలకు తావుండకూడదని విశ్లేషకులు చెబుతున్నారు.

ఈవిఎం గోడౌన్‌లో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ఆర్‌డిఒ కార్యాలయ ప్రాంగణంలోని ఈవిఎంల గోడౌన్‌ను కలెక్టర్ ఎం హరి నారాయణన్ పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా సోమవారం సాయంత్రం ఈవిఎం గోడౌన్లను కలెక్టర్ సందర్శించారు. ఈవిఎం గోడౌన్లో జరుగుతున్న పనుల పు రోగతిని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా గోడౌన్లో అభివద్ధి పనులను పూర్తిచేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డిఒ మలోల, తహశీల్దార్ సుబ్బారెడ్డి ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని 33/11 డి.ఎస్.ఆర్. సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె.వి. గౌతమి నగర్ ఫీడర్ లో కొత్త ట్రాన్స్ఫార్మర్ (ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్ఫార్మర్) ఏర్పాటు కారణంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నేతాజీ నగర్,ఎస్‌బిఐ కాలనీ, వాటర్ ట్యాంక్ డౌన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తుందన్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని,అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

సర్వీసు ఓట్లు నమోదు

ప్రజాశక్తి -కందుకూరు : రాష్ట్రంలో జరిగిన జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ ప్రాంతాలలో విధుల్లో ఉన్న వారి ఓట్లు 692 ఓట్లు వచ్చాయి. వాటిలో 609 ఓట్లు పోలయ్యాయి. సర్వీస్ ఓట్లల్లో భాగంగా సోమవారం ఒక్క ఓటు రిజిస్టర్ పోస్టు ద్వారా అందింది. ఆ ఓట్లను సబ్ కలెక్టర్ కార్యాలయంలోని రికార్డు గదిలోని స్ట్రాంగ్ రూమునకు చేర్చి భద్రపరిచారు. ఈరోజు పోలైన సర్వీస్ ఓటు ఒకటితో కలుపుకొని ఇప్పటికీ 32 ఓట్లు నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. తహశీల్దార్ జి శ్రీ చరణ్, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాదు, వైసిపి ఎలక్షన్ చీఫ్ ఏజెంట్ ముప్పవరపు కిషోర్, టిడిపి ఎలక్షన్ ఏజెంటు ముచ్చు శ్రీనివాసులు భద్రతా సిబ్బంది ఉన్నారు.

పాఠశాలల్లో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి -ఉలవపాడు : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి ఎం.వి.వి ప్రసాద్ రావు ఆదేశాల మేరకు పాఠశాలల్లో వంటల నిర్వాహకులకు మండల విద్యాశాఖ అధికారి - 2 పి.రమణయ్య ఆధ్వర్యంలో పాఠశాలకు పునః ప్రారంభం దష్ట్యా తగు జాగ్రత్తగా, సూచనలు తెలిపారు. కార్యక్రమంలో ట్రెనింగ్ సిబ్బంది తోపాటు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్, సిఆర్‌పిలు ఉన్నారు.

విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి -ఉలవపాడు : స్థానిక శాఖ గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో భాగంగా సోమవారం నాడు పాఠశాల విద్యార్థులకు పుస్తక పఠనం చేయించినట్లు గ్రంథ పాలకుడు డి కోటేశ్వరావు తెలిపాడు. అనంతరం గ్రంథాలయంలో విద్యార్థులకు శారీరిక మానసిక ఆనందం కోసం ఖోఖో పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొత్తం 45 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారు.

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి -కందుకూరు : ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణాసంస్థ, కందుకూరులో 2024-2025వ సంవత్సరానికి గానూ మొదటి విడత ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా (వెబ్ సైట్) దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ జె.హెచ్. హర్షవర్ధన్ తెలిపారు. ఈ మేరరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

పలుచోట్ల కార్డెన్‌సెర్చ్

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని మొగిలిచర్లలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సోమవారం ఉదయం7 గంటల సమయంలో గుడ్లూరు సిఐ బివివి.సుబ్బారావు ఆధ్వర్యంలో లింగస ముద్రం ఎస్ఐ ఎం బాజీ బాబు,వివి పాలెం ఎస్ఐ మహేంద్ర నాయక్ సర్కిల్ పోలీస్ సిబ్బంది తో కలిసి కార్డెన్ సెర్చ్ చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి సెర్చ్ చేసి అనుమానిత ప్రదేశాలను తనిఖీ చేసి పరిశీలించారు.సరైన వెహికల్ డాక్యుమెంట్స్ లేని ఏడు బైక్‌లను స్టేషన్‌కు తరలించారు.

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి -కందుకూరు : ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణాసంస్థ, కందుకూరులో 2024-2025వ సంవత్సరానికి గానూ మొదటి విడత ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా (వెబ్ సైట్) దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ జె.హెచ్ .హర్షవర్ధన్ తెలిపారు. ఈ మేరరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

జీతాలు ఇప్పించండి సారూ..

నాలుగు నెలల నుండి జీతాలు రాలేదంటూ ఆర్‌డిఒకు స్కూల్ స్వీపర్ల వినతి

ప్రజాశక్తి కావలి -రూరల్

నాలుగు నెలల నుంచి ఆగిన తమ జీతాలను ఇప్పించాలని కోరుతూ స్కూల్ స్వీపర్లు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌డిఒ శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే 26మంది స్కూల్ స్వీపర్లకు గత నాలుగు నెలల నుండి జీతాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇటీవల ఎంఇఓకు కూడా అర్జీ అందజేశామని, కానీ వారు స్పందించలేదని తెలిపారు. కనీసం తమరైనా స్పందించి జీతాలు ఇప్పించండి సారూ అని వేడుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి ఎర్రోజెట్టి కృష్ణమోహన్ మాట్లాడుతూ కావలి పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే 26మంది స్కూల్ స్వీపర్లు ఉన్నారని, వీరందరూ నిరుపేదలని వీరికి ప్రతినెల జీతం వస్తేనే వారి కుటుంబాలు గడవడం అంతంత మాత్రంగా ఉంటాయని తెలిపారు. ఒక నెల జీతం రాకపోయినా తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిపారు. ఇప్పటికే నాలుగు నెలల నుండి వీరికి జీతం రాకపోవడంతో మరి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీరికి ఇచ్చే జీతాలు మాత్రం నెలకు రూ.6వేలు ఇస్తున్నారని తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేయిస్తున్నారని తెలిపారు. పనికి తగిన వేతనం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇవ్వడం లేదని ఉదయం 7:30 గంటలకు స్కూల్‌కు వెళ్లి సాయంత్రం 4:30 గంటలకు ఇళ్లకు వెళ్తారన్నారు. వీళ్ళు ప్రతిరోజు స్కూలు చిమ్మడం, నీళ్లు పెట్టడం, టాయిలెట్లు శుభ్రం చేయడం, పిల్లల జాగ్రత్తలు ఇంకా అనేక పనులు చేస్తుంటారని వీరికిచ్చే తక్కువ జీతాలు అని, అయినా కూడా ప్రతినెల ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా జోక్యం కల్పించుకొని వెంటనే స్కూల్ స్వీపర్లకు రావాల్సిన నాలుగు నెలల జీతాలు వెంటనే ఇప్పించాలన్నారు. అలాగే కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, స్కూల్ స్వీపర్లు ఎ.ఆదిలక్ష్మి, ఎం.పద్మ, సిహెచ్.వినుకొండమ్మ, ఇ.తిరుపతమ్మ, ఎం.కామాక్షి, వై.రామయ్య, వి.శివ, శోభ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేస్తున్న స్కూల్ స్వీపర్లు

నానిని పరామర్శిస్తున్న మలిశెట్టి వెంకటేశ్వర్లు

పులివర్తి నానికి 'మలిశెట్టి' పరామర్శ

ప్రజాశక్తి-కావలి

చంద్రగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పులివర్తి నానిని సోమవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కావలి మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు పరామర్శించారు. 14వ తేదీ స్ట్రాంగ్ రూమ్ వద్దకు వెళ్లిన పులివర్తిని కొంతమంది వైసిపి నాయకులు దాడి చేసి, హత్యా ప్రయత్నం చేయడం, గన్‌మెన్ చొరవతో గాలిలో కాల్పులు జరుపగా దుండగులు పారిపోవడం జరిగింది. ఆ దాడిలో నాని తీవ్ర గాయాల పాలయ్యారు. ఆయనను వారి స్వగృహంలో మలిశెట్టి కలిసి పరామర్శించి, వారు ఆరోగ్యంగా కోలుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

29న జక్కా వెంకయ్య వర్ధంతి

- జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి

అల్లూరు నియోజకవర్గ మాజీ ఎంఎల్‌ఎ, జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య 6వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఫర్ధిన్‌బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 29వ తేదీన జక్కా వెంకయ్య వర్ధంతి జరుగునని మండల పరిధిలోని సిపిఎం అనుబంధ సంఘాలు సానుభూతిపరులు పాల్గొనాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేశ్వరావు, సభ్యులు పందిళ్ళ వెంకటేశ్వరు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి వెంకటకృష్ణయ్య

సరైన మోతాదులో ఎరువులు వాడాలి

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని అన్నారెడ్డిపాలెం పలు ప్రాంతాలలో రైతు భరోసా కేంద్రాలలో సోమవారం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో సేంద్రీయ ఎరువులు నానో యూరియా నానో డిఎపిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఓ మోతాదులో ఎరువులు వాడటం వల్ల భూసారాన్ని కాపాడుకోవచ్చని అన్నారెడ్డిపాలెం, అలగానిపాడు, గ్రామ రైతులకు పచ్చి రొట్టి విత్తనాలు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో విఎఎలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రమాద తీరును పరిశీలిస్తున్న పోలీసులు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎఎస్‌పేట అడ్డరోడ్డు వద్ద నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై ఆటో అదుపుతప్పి పడిపోవడంతో కడపకు చెందిన కరీమున్నీసా (45) అనే మహిళ మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆత్మకూరులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కడప నుండి బస్సులో వచ్చి నెల్లూరు పాలెంలో దిగి ఎఎస్‌పేటలో ఉన్న పుణ్య క్షేత్రం దర్శనం కోసం వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలియజేశారు. పోలీసులకి సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఆత్మకూరు సిఐ జి.వేణు, ఎస్ఐ ముత్యాలరావు, వారి సిబ్బంది ప్రమాదానికి గల కారణం తెలుసుకున్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మెహతాజ్

ఖమ్మంపాడులో వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

చేజర్ల మండలంలోని తూర్పు ఖమ్మంపాడు ఉపకేంద్రంలో 104 వాహనం ద్వారా రోగులకు సోమవారం వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మెహతాజ్ మాట్లాడుతూ ఎక్కువగా షుగర్, బిపి నొప్పుల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విటమిన్లు, ఖనిజ లవనాలు పదార్థాలను తీసుకోవాలన్నారు. షుగర్ బిపి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో 50మంది రోగులకు పరీక్షలు నిర్వహిం వైద్యం చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రయ్య, మస్తానమ్మ ఎఎన్ఎం, ఆశావర్కర్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌లు బ్యాంకుల్లో వేయొద్దు..

ప్రజాశక్తి-కావలి

వృద్ధుల, వికలాంగులకు ఇచ్చే పింఛన్‌లు బ్యాంక్‌లకు వేయవద్దు అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి కోరారు. సోమవారం కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ వి కె శీనా నాయక్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ 1వ తేదీన వృద్ధులు, దివ్యాంగుల పింఛన్‌లు బ్యాంక్‌లకు వేసి సామాజిక పింఛన్‌దారులను ఇబ్బంది పెట్టారని తెలిపారు. 75శాతం బ్యాంక్‌ల నుండి పింఛన్ పొందలేదన్నారు. బ్యాంక్‌ల్లో పింఛన్ వేయడం వల్ల ఎప్పుడో 7సంవత్సరాల క్రితం అకౌంట్‌లు ఓపెన్ చేసి ట్రాన్సక్షన్స్ జరపకపోవడం వల్ల వృద్ధులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. పింఛన్ కోసం నడి ఎండలో చిత్రహింసలకు గురయ్యారని తెలిపారు. బ్యాంక్‌లో సరైన అమౌంట్ లేదని, కెవైసి చేయించాలని, ఆధార్, పాన్‌కార్డులు కావాలని అనేక ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. బ్యాంక్‌ల నియమాలు పాటించాలంటే ఒక్కరికి కూడా పింఛన్ రాదన్నారు. నడి ఎండలో చిత్ర హింసలు పెట్టారని తెలిపారు. బ్యాంక్‌ల చుట్టూ తిరిగినా ఇప్పటి వరకు పింఛన్ ఇవ్వలేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 1వ తేదీ ఇచ్చే సామాజిక ఫించన్‌లు బ్యాంక్‌ల ద్వారా వేయకుండా సచివాలయ ఉద్యోగస్తులు 12మంది ఉన్నారు కాబట్టి వారి ద్వారా పంపిణీ చేయాలని కోరారు. బ్యాంకుల్లో వేసిన డబ్బును ప్రభుత్వానికి పంపించాలని తెలిపారు. రూ.1300కోట్లలో రూ.800కోట్లు బ్యాంకుల్లో జమ చేసుకున్నాయన్నారు. బ్యాంక్‌లపై చర్యలు తీసుకోవాలని, వృద్ధాప్య ఫించన్‌లు గతంలో ఇచ్చిన విధంగానే సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇవ్వాలని తెలియజేశారు. కార్యక్రమంలో ముక్కు మోహన్‌రావు, జెడ్డా వాసు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న దళిత నాయకులు


తరచూ మరమ్మతులకు గురవుతున్న ట్రాన్స్‌ఫార్మర్

విద్యుత్ సమస్యతో ఇక్కట్లు..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నందవరం గ్రామం పీర్లచావిడి సెంటర్ పక్కలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తుప్పు పట్టి తరచూ మరమ్మతులకు గురవుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సింగల్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా వందల గృహాలకు విద్యుత్ సరఫరా కానుండడంతో ట్రాన్స్‌ఫార్మర్ తరచూ మరమతులకు గురి కావడంతో రాత్రి వేళలో అంధకారంలో మగ్గుతున్నామన్నారు. వేసవికాలం కావడంతో ఎసిలు ఫ్రిడ్జ్‌లు, కూలర్లు, ఫ్యాన్లు, గృహాల్లో విద్యుత్ వాడకం అధిక కావడం వల్ల తరచుగా ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురవుతుందన్నారు. రాత్రి వేళల్లో కరెంటు సరఫరా లేకపోవడంతో ఉక్కపోత, దోమలతో చిన్నపిల్లలు నిద్రపోవడం లేదని నరకయాతన అనుభవిస్తున్నామని వాపోయారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 860పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వాటిలో 790పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 46పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. వాటిలోఎన్ఎస్ 16ఎన్ బి19 సిఆర్ 11ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న 24పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.320కాగా కనిష్ఠ ధర రూ.205, సగటు ధర రూ.277.59 నమోదు కాగా, వేలంలో 22మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

ఉదయగిరిపై టిడిపి జెండా ఎగురుతుంది..

ప్రజాశక్తి-ఉదయగిరి

4న వెల్లడి కానున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఉదయగిరి కోటపై కాకర్ల సురేష్ తెలుగుదేశం జెండాను ఎగురవేస్తారని టిడిపి మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గంలో పోటీచేసిన టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ తన తమ్ముడు యువనేత సునీల్ సేవామూర్తి అన్న గెలుపు కోసం అనేక వ్యూహాలు రచించి టిడిపి విజయాన్ని ఒక తాటిపైకి తీసుకువచ్చారు. ఎన్నికల సమయంలో మెట్ట ప్రాంతానికి వచ్చి వరాలు కురిపిస్తూ కఠోర శ్రమ పడ్డారన్నారు. దాంతో కార్యకర్తలు నాయకుల్లో కూడా మనోధైర్యం ఉత్సాహం కలిగి పార్టీ విజయానికి ముందుకు సాగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చరిత్రను తిరగరాస్తూ నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి పదవి చేపట్టడం ఖాయమని ఆశాభవం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని కుట్రల పన్నినా ముఖ్యమంత్రి ఎన్‌డిఎ కూటమితో సాధ్యమవుతుందన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్‌ఎగా కాకర్ల విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈదురు గాలుల బీభత్సం

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలో ఆదివారం రాత్రి నుంచి కొనసాగుతున్న ఈదురు గాలుల బీభత్సంతో పట్టణ గ్రామీణ ప్రాంతాలలో బీభత్స సృష్టిస్తోంది. ఆ గాలులకు ప్రజలు కూడా భయాందోళనకు గురవుతున్నారు. చెట్లు కూడా నేలకొరగడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. ఈదురు గాలులు, ప్రతి ఏడాదిలాగే మే, జూన్‌లలో ఈ ప్రాంతంలో ఈదురు గాలులు రావడం సర్వ సాధారణం. అయితే ఈసారి వీస్తున్న ఈదురు భయంకరమైన శబ్ధంతో గాలులు రావడం విద్యుత్ అంతరాయం పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. ఇళ్లల్లో పెంచుకుంటున్న పండ్ల వివిధ రకాల చెట్లు నేలకొరగడంతో ప్రజలు భయాందోళన గురై అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దానికి తోడుగా ఈ ఈదురు గాలులతో వాతావరణంలోని తేమ శాతం తగ్గి ప్రజల్లో ఎండ తాకిడికి తీవ్ర అస్వస్థత గురయ్యే అవకాశం ఉన్నందున ఆరోగ్య సంబంధిత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

జాబ్ అచీవర్స్ డే

ప్రజాశక్తి-కోవూరు

నార్త్ రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర డిప్లొమా కళాశాలలో సోమవారం జాబ్ ఆచివర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పి.గుణశేఖర్ మాట్లాడుతూ 2021-24.బ్యాచ్ డిప్లమా విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ కంపెనీలకు డిప్లొమా విద్యార్థులు సెలెక్ట్ అవ్వడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. సెలెక్ట్ అయిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రిన్సిపల్ ప్రకాష్ రావు మాట్లాడుతూ టీవీఎస్, సుందరం, చెన్నయ్, జాస్మావా, ఇన్ఫోటెక్ ప్రముఖ కంపెనీలకు తమ విద్యార్థులు ఎంపికవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగ అధిపతులు ఎఒ గిరీష్ పాల్గొని జాబ్ అచీవర్స్‌కు అభినందనలు తెలిపారు.



అజయ్‌కుమార్‌కు స్వాగతం

ప్రజాశక్తి - నెల్లూరు

జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్‌కు ఆ పార్టీ నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్ స్వాగతం పలికారు. సోమవారం రేణిగుంట విమానాశ్రయంలో స్వాగతం పలికిన జనసేన పార్టీ నాయకులు కృష్ణా పెన్నా రీజినల్ కోఆర్డినేటర్ నాగరత్నం, చిరంజీవి యువత రాష్ట్ర నాయకులు వేటూరి రవికుమార్, కారంపొడి కృష్ణారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు ఆషిక్ అలీఖాన్, పవన్ తదితరులున్నారు.

అందుబాటులో లేని సర్వాయపాలెం విఆర్ఒ

- భూ సమస్యలు, ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజల అవస్థలు

ప్రజాశక్తి - కావలి రూరల్

మండలంలోని గ్రామ పంచాయతీలలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అందుబాటులో ప్రతి గ్రామంలో ప్రభుత్వం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసింది. సచివాలయాల్లో సుమారు 10 శాఖలకు పైగా అధికారులను నియమించి గ్రామాల్లోని ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేలా సచివాలయాలలో గ్రామస్థాయి అధికారులను నియమించారు. గ్రామ సచివాలయాల్లో ఉన్న శాఖల్లో రెవెన్యూ శాఖ కీలకమైనది. ప్రజలు నిత్యం ఏదో ఒక సమస్యపై ఎక్కువగా గ్రామ రెవెన్యూశాఖ అధికారిని సంప్రదించేందుకు సచివాలయాలకు వస్తుంటారు. దానిలో భాగంగానే కావలి మండల పరిధిలోని సర్వాయపాలెం గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న విఆర్ఒ గతవారం రోజుల నుండి విధులకు రాకపోవడంతో ఆ గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా కుల, ఆదాయ ధ్రువీకరణ, డేట్ ఆఫ్ బర్త్, ఇతర భూ సమస్యలపై ప్రజలు నిత్యం సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. సర్వాయపాలెం సచివాలయంలోని గ్రామ రెవెన్యూ అధికారి ఎప్పుడు వస్తాడో.. ఎప్పుడు పోతాడో.. అసలు విధులకు వస్తాడో రాడో కూడా తెలియక ప్రతిరోజూ మహిళలు, వృద్ధులు సైతం సచివాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వ శాఖలోని ఒక బాధ్యత కలిగిన విఆర్ఒ తన విధులపై ఇత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రజల అవస్థలు వర్ణణాతీతంగా ఉన్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సదరు అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకొని గ్రామ సచివాలయ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ విషయంపై కావలి తహశీల్దార్ కె.నగేష్‌ను సోమవారం ప్రజాశక్తి వివరణ కోరగా.. సర్వాయపాలెం గ్రామ రెవెన్యూ అధికారిని తాను రెండు రోజులు పాటు ఇతర విధులకు కేటాయించినట్లు తెలియజేశారు.

రిజిష్టర్డ్ వీలునామా డాక్యుమెంట్ పోయినది

మర్రిపూడి మహేంద్ర, తండ్రి **మాదవ రావు**, పేరుమీదగల రిజిష్టర్ విల్లు డాక్యుమెంట్ నెం.**12 of BK III 2020 తేది:17-06-2020,** ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు మునిసిపాలిటీ, కందుకూరు గ్రామంలో కోరుమెట్ట **సర్వే నెం.282/1 రు య 9.40** సెంట్లలోని నాకు గల య **1.37** సెంట్లు భూమికి **హద్దులు: తూర్పు:** మర్రిపూడి మైథిలి భూమి, **దక్షిణం:** మల్లెబోయిన వెంకయ్య భూమి, **పడమర** : కంచర్ల రామయ్య భూమి, **ఉత్తరం** : కోవూరు పోవు రోడ్డు. పై తెలిపిన ప్రాపర్టీని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కందుకూరు బ్రాంచ్ కోడ్ 00854 మార్టిగేజ్ చేసి బ్యాంక్ లోను తీసుకొనుచున్నారు. దీనికి సంబంధించి కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ డాక్యుమెంట్ మిస్ అయిన విషయము ఎఫ్.ఐ.ఆర్. నెంబర్ : **MLD012400419867** ఫైల్ చేసివున్నారు. ఇల్లు మారుతుండగా పోయినది.

మర్రిపూడి మహేంద్ర, తండ్రి **మాదవ రావు**,
కందుకూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
సెల్: 7981939334

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 1139 / 2023
State Bank of India, Fathekhanpet Branch, Nellore, Represented by its Chief Manager - Plaintiff
Vs
Ankamraju Matcha - Defendant
Notice
To,
Ankamraju Matcha,
S/o **Ankaiah,** residing at D.No.12-04-278, G.V.S.R. Thota, Near Old Municipal Office, Santhapeta, Nellore, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే15-07-2024దీ** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జి.వి.ఎల్.నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 874 / 2019
State Bank of India, Vedayapalem, Nellore, Represented by its Chief Manager - Plaintiff
Vs
Rayapu Rambabu - Defendant
Notice
To,
Rayapu Rambabu,
S/o **Rayappa,** residing at D.No.26-168, Usman Sahebpet, Nellore, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే09-07-2024దీ** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జి.వి.ఎల్.నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The VIII Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 444 / 2023
1. **Indla Prameela** and 4 others - Claimants
Vs
1. **Thirumalasetty Satheesh** (Owner of Bike) and 2 others - Respondents
Notice
To,
R1. Thirumalasetty Satheesh,
S/o **Thirumalasetty Raja,** Resident of S.T. Colony, Devispet, Indukurpet Mandal, SPSR Nellore District-524314 Owner of the Motor Bike bearing No.AP.39-AY-1809.
పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే11-06-2024దీ** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎ.వి.ఎస్.రవీంద్ర కుమార్, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The District Consumer Disputes Redressal Commission : Nellore.
C.C.No. 20 / 2024
Dwarasi Phanindra Reddy - Complainant
Vs
1. **Pure,** (Previously SSS Enterprises) Rep. by its Proprietor, B.V. Nagar, Nellore.
2. **Pure Electric Vehicle,** Rep.by its Manager, Hyderabad. - Opposite Parties
Notice
To,
Opp-1. Pure, (Previously SSS Enterprises)
Rep. by its Proprietor, D.No. 26-9-942/1, Sapthagiri Layout, Opp. MRF Tyres, Mini Bypass Road, B.V. Nagar, SPSR Nellore. At present: Opposite CID Office, Kondayapalem Gate, SPSR Nellore.
పై నెంబరున కంప్లయినెంట్ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో మీపై కంప్లయింట్ దాఖలు చేసియున్నారు. సదరు కంప్లయింట్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే20-06-2024దీ** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జి.శ్రీనివాసులు, బి.కాం., బి.ఎల్.,
ఎండి. రహీమ్‌ఖాన్, ఎం.బి.ఎ., బి.ఎల్.,
కంప్లయినెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

Before The VI Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 422 / 2022
Arava Rangaiah - Claimant
Vs
1. **B.Bala Subramanayam** and 2 others - Respondents
Notice
To,
R1. B.Bala Subramanayam,
S/o **Subramanayam @ Rani,**
Driver of Auto AP 26 TB 6394, Resident of Rajula Complex, Gudipallipadu, SPSR Nellore District.
పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే13-06-2024దీ** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం.శ్రీనివాసులు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
ఎండి. రహీమ్‌ఖాన్, ఎం.బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.